విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   మంగళవారం 10 డిసెంబర్ 2024   పేజీలు : 6 వేల : 2.00


## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి




రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమం అనంతరం తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరిగింది. తెలంగాణ తల్లి అంటే భావన కాదు.. నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం తెలంగాణ తల్లి అంటూ ఆయన తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పన జరిగిందన్నారు. విగ్రహం రూపు..ఎడమ చేతిలో వరి.. మొక్క జొన్న కంకి.. సజ్జ కంకీ.. మెడ లో కంటే.. చేతికి ఆకుపచ్చ గాజులు.. ఆకుపచ్చ చీర బంగారు రంగు అంచు.. పోరాట స్ఫూర్తిని తెలిపేలా%ా% పిడికిళ్లు తెలంగాణతనం, పోరాట పటిమను ప్రతిబింబిస్తుందనడంలో సందేహం లేదు. విగ్రహావిష్కరణ అనంతరం జయ జయహే తెలంగాణ.. గీత రచయిత అందెశ్రీని సీఎం రేవంత్ రెడ్డి సత్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకర్తలు ప్రొఫెసర్ గంగాధర్, రమణారెడ్డిలను సన్మానించారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

# పెద్ద ప్రమాదమే తప్పింది




మేడ్చల్ జిల్లా బండ మందారంలో స్కూల్ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లిన ఈ ఘటన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మేడ్చల్ మండలం బండ మందారం దగ్గర చాణక్య విజన్ స్కూల్ కి చెందిన బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో బస్సులో 20మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది.డ్రైవర్ నిర్లక్ష్యంతోనే బస్సు పంట పొలాల్లోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. స్కూల్ వదిలాక రాయులపూర్ నుండి బండ మందారం గ్రామంలో కి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి అపాయం జరగకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాద సమయంలో అక్కడే ఉన్న గ్రామస్థులు సకాలంలో స్పందించి విద్యార్థులను రక్షించారు. బస్సును రోడ్డు పైకి చేర్చి పిల్లలను బయటికి తీశారు గ్రామస్తులు. పలువురు విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# తెలంగాణకు పెద్ద సంస్థలు

## కొత్త పరిశ్రమలతో వేల మందికి ఉపాధి




రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మరో 4 పెద్ద సంస్థలు ముందుకొచ్చాయి. ప్రభుత్వంతో రూ.7,592 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాయి. ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రంగంలో ఆజాద్ ఇంజనీరింగ్ సంస్థ రూ.300 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.ఘనపూర్?లో 25 ఎకరాల విస్తీర్ణంలో సూపర్ అల్లాయ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్? ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 600 మందికి ఉపాధి కల్పించనుంది. ఎలక్ట్రానిక్స్?అండ్?ఎనర్జీ స్టోరేజీకి సంబంధించి ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ రూ.1,700 కోట్లతో సోలార్ ఇంగాట్స్, అల్యూమినియం ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. సీతారాంపూర్‌లో 125 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఈ ప్లాంట్ ద్వారా 1,500 మందికి ఉపాధి కల్పించనుంది.ఇదే సెక్టార్‌లో ప్రీమియర్ ఎనర్జీస్ గ్లోబల్ ఎన్విరాన్మెంట్? ప్రైవేట్ మిటెడ్ సంస్థ.. సీతారాంపూర్‌లోనే 4 గిగావాట్ల పీవీటాప్ కాన్‌సెల్, 4 గిగావాట్ల పీవీటాప్?కాన్? మాడ్యూల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. 75 ఎకరాల్లో రూ.3,342 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉపాధి కల్పించనుంది. ఫ్యాబ్?సిటీలో లెన్స్ కార్ట్ సంస్థ.. కళ్లద్దాలను తయారు చేసే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్?ను ఏర్పాటు చేయనుంది. రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్ ద్వారా 2,100 మందికి ఉపాధి దొరకనుంది. మొత్తంగా రూ.7,592 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరగ్గా, 5,200 మందికి ఉపాధి లభించనుంది.

## కోఠిలో ఆశా వర్కర్ల ఆందోళన

# పోలీసులతో వాగ్వాదం



హైదరాబాద్ కోఠిలో ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేల ఫిక్స్డ్ జీతాలు డిమాండ్ చేస్తూ కోఠి డిఎంవి కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్నారు.పోలీసులు నచ్చజెప్పడానికి ప్రయత్నించగా.. వారితో వాదనకు దిగారు ఆశా కార్యకర్తలు. ఏసీపీ శంకర్తు ఆశా వర్కర్లను చుట్టుముట్టారు. పరిస్థితుల అదుపుతప్పడంతో పోలీసులు ఆశా వర్కర్లను అరెస్ట్ చేశారు.ఆందోళనకారులను అక్కడి నుంచి తరలిస్తున్నారు పోలీసులు. ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకుంటున్న తరుణంలో ఓ మహిళా పోలీస్ అధికారిపై చేయి చేసుకుంది. ఆశావర్కర్లను పోలీస్ వ్యాన్ ఎక్కిస్తుండగా.. అధికారి చెంపపై కొట్టింది మహిళ. అ సన్నివేశం వీడియోలో రికార్డ్.. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఖమ్మం కలెక్టరేట్‌లో ఏసీబీ సోదాలు

# పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్



ఖమ్మం కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులు ట్రెజరీ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నగేష్ ను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన అటెండర్ భార్యకు పెన్షన్ డబ్బులు రూ.నాలుగు లక్షలు రాగా వాటిని శాంక్షన్ చేసేందుకు రూ.40,000 డిమాండ్ చేసినట్లు తెలిపారు. బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో సోమవారం సీనియర్ అసిస్టెంట్ నగేష్ రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితురాలు తన భర్త పింఛను కోసం నగేష్ ని కలవగా రూ. 40 వేలు డిమాండ్ చేశారని దానికి సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులతో తమను ఆశ్రయించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. రికార్డుల ఆధారంతో నిందితుడు నగేష్ ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ మంత్రి ని కలిసిన నరేష్ గౌడ్



**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్తా):** యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా నరేష్ గౌడ్ మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ శాసన సభ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఎ చంద్రశేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గంతో పాటు, జహీరాబాద్ నియోజకవర్గ కార్యవర్గాన్ని చంద్రశేఖర్ కు పరిచయం చేశారు. చంద్రశేఖర్ నరేష్ గౌడ్ ను శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని యువజన నాయకులకు చంద్రశేఖర్ సూచించారు.

## రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి



**-సిపిఎం మండల కార్యదర్శి పోననబోయిన హుస్సేన్ డిమాండ్...**

**హుజూర్ నగర్ డిసెంబర్ 9 మన వార్త**

హుజూర్ నగర్ బైపాస్ రోడ్డు నుండి లక్కవరం టు శ్రీనివాసపురం వరకు ఇటీవల కురిసిన వర్షశాల కారణంగా రోడ్లు పక్కన మట్టి కొట్టకపోయి ప్రమాదకరంగా ఉన్నాయి రహదారిపై గుంటలు ఏర్పడడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అధికారులు వెంటనే గుంటలు పూడచ్చాలంటూ హుజూర్ నగర్ సోమవారం మండల పరిధిలోని సిపిఎం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ బైపాస్ నుండి లక్కవరం శ్రీనివాసపురం వరకు సుమారు పది కిలోమీటర్ల దూరంలో రోడ్లపై ఏర్పడిన గుంటలను పట్టించుకోకపోవడం కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రాణాలు కోల్పోతున్నారని మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న రహదారి గుంటల పట్ల అధికారులు పాలకులు నిర్లక్ష్యం తగదన్నారు ఈ రహదారిపై రైతులు ధాన్యం బస్తాలు ట్రాక్టర్ల పై తీసుకెళు _న్న సమయంలో గుంటలలో బస్తాలు పడి రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ రహదారిపై ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోతున్నారని మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారని వాపోయారు వెంటనే గుంటలు పూడ్చి రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదకరంగా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారులు పట్టించుకోనట్లు అయితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లక్కవరంలో గుంటలను పరిశీలించి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను మండల కమిటీ సభ్యురాలు తంగళ్ళ .వెంకట చంద్ర నూకల. లక్ష్మీనరసమ్మ . సైదమ్మ. బొమ్మ గాని. సైదులు తంగిళ్ళ. గోపరాజు కట్ట .కృష్ణ రావు పారుపల్లి. శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## అజ్ఞాతం వీడి జన జీవన స్రవంతిలో కలవండి



**-బెల్లంవల్లి ఏసీపి రవికుమార్...**

**మంచిర్యాల్ డిసెంబర్ 09 ( మన వార్త ప్రతి నిధి)**

అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఊరు మందిమర్రి గ్రామ నివాసుడైన మావోయిస్టు పార్టీ సభ్యుడు బబ్బెర రవి ఇంటికి వెళ్లి ఆయన తల్లి లక్ష్మిని కలిశారు. ఆమె ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 24 సంవత్సరాలుగా అజ్ఞాతంలో ఉన్న ఆమె కుమారుడిని లొంగిపోయేలా నచ్చజెప్పాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమెకు కొన్ని నిత్యావసర సరుకులు,25 కిలోల బియ్యం, దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధ్యం కాని సిద్ధాంతాలు, ఆశయాలతో అడవిలో ఉంటూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారే తప్ప,సాధించింది ఏమి లేదన్నారు. జన జీవన స్రవం తిలో కలిస్తే పునరావాసం కల్పిస్తామని, అనారోగ్యం తో ఉ న్నవారికి మెరుగైన చికిత్సనందిస్తామని హామీ ఇచ్చారు. ఏలాంటి ఇబ్బందులున్నా చట్టపరిధిలో పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. ఇప్పటికే ఎందరో ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు శోకం మిగిల్చారని పేర్కొన్నారు. వారు అక్కడ అడవిలో ఉండి ఇక్కడ కుటుంబ సభ్యుల పరిస్థితులను ఏమాత్రం అర్థం చేసుకోవడం లేదని, ఫలితంగా ఇక్కడి వాళ్ళ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్సై రాజశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తాజా మాజీ సర్పంచుల అరెస్టు




**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం తాజా మాజీ సర్పంచులను పోలీసు అధికారులు అరెస్టు చేశారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జేఏసీ పిలుపు మేరకు తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ను, శేఖాపూర్ తాజా మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి ని, మల్చేల్మా తాండ చందర్ చవాన్ ను, రాయిపల్లి డి తాజా మాజీ సర్పంచ్ విజయ్ ని, బూర్దిపాడు అబ్రహాం ను అరెస్టు చేసి, అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ గ్రామ ప్రథమ పౌరులుగా, సర్పంచులుగా ఐదు సంవత్సరాలు గ్రామ ప్రజలకు సేవ చేసి, సొంత డబ్బులతో గ్రామ అభివృద్ధి పనులను చేశారని, చేసిన పనుల డబ్బులను విడుదల చేయమని అడిగితే చీటికి మాటికి ముందస్తు అరెస్టులు చేయడం సర్పంచులను అవమానించడమే అన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల బిల్లులు చెల్లింపులో అకౌంట్స్ అధికారుల నిర్లక్ష్యం పై

## ఏఐటీయుసిఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 (మన వార్తప్రతినిధి )**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 7వ తేదీ లోపు వేతనాలు చెల్లించాల్సి ఉండగా,తీవ్ర జాప్యం జరుగుతున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల బిల్లులను క్లియర్ చేయకుండా పక్కన పెట్టి నిర్లక్ష్యంగా చేస్తున్న ఎకౌంట్స్ అధికారుల నిర్లక్ష్యం విడనాడాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నాడు కార్పొరేట్ సివిల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ తక్షణమే వేతనాలు చెల్లింపుకు అన్ని విభాగాల ప్రధాన అధికారులు చర్యలు తీసుకోవాలని,బిల్లులు క్లియర్ కావడానికి అవసరమైన కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే నరసింహారావు,వినోద, అనసూర్య,విజయలక్ష్మి, శంకర్, శేఖర్, శ్రీను, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం



**జగిత్యాల, డిసెంబర్ 9 ( మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. ప్రాంత సేవ ప్రముక్ కోమల రాజేందర్ రెడ్డి ప్రారంభించారు.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, విశ్వ హిందూ పరిషత్ సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు, ఉచిత కంప్యూటర్ శిక్షణ, కేంద్రాలు, బ్యూటీషియన్ శిక్షణ, 150 మంది అనాధ శవంలా పిల్లలకి ఆశ్రమం,ఈ విధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ జిల్లా పట్టణ సేవ ప్రముక్ రాజేంద్రప్రసాద్,జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్,వీ హెచ్ పి పట్టణ అధ్యక్షుడు జిట్ట వేణి అరుణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు తవుటు రామచంద్రం,జిల్లా కోశాధికారి మామిడాల రాములు, సహకోశాధికారి అనుగుర్తి శ్రీధర్,నగర కార్యదర్శి ఎదురుగట్ల పరంధాం, అశోక్జీ.భూమేష్, అంకరి సుధాకర్ సంపూర్ణ చారి ఆచార్య సత్యం, గాజోజు వర్షిణి, ఆరువ లక్ష్మి ,బీరెల్లి స్వప్న, నక్క కవిత,మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్తా)**: ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జహీరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కార్, మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ లు కేక్ కట్ చేసి సోనియాగాంధీ పుట్టిన రోజు సంబరాలు జరిపారు. జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు నిర్ణయంలో ప్రధాన పాత్ర పోషించి, దశాబ్ద ఉద్యమ కళ నెరవేర్చిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన అధికార అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందని వివరించారు. కార్యక్రమంలో శెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు మక్సుద్, నరసింహా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాల లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**-పాల్గొన్న జగిత్యాల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్..**

**జగిత్యాల ,డిసెంబర్ 9 (మనవార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలో బ్లాక్ చౌరస్తా వద్ద రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78 వ జన్మదినం సందర్భంగా గుడిలో విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల, కండువా కప్పి సీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..ప్రజల అకాంక్షను నెరవేర్చుడానికి ఆత్మబలిదా నాలను ఆపేందుకు, కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించి తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అన్నారు. దేశ ప్రధాని పదవి వచ్చినా వద్దనుకొని వదిలిన మహానేత అని కొనియాడారు. సంక్షేమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాళ్ళ జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హేమచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంబించిన సొసైటి చైర్మన్ మండె



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 (మన వార్త ప్రతినిధి )**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించబడుతున్న లక్ష్మీదేవిపల్లి మండలం లోని హేమచంద్రాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం చైర్మన్ మండె వీరహనుమంతరావు ప్రారంబించారు, ఈ సందర్భంగా హేమచంద్రపురం కొనుగోలు కేంద్రం లో ధాన్యం ఆరబేట్టుకున్న రైతులతో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యం నకు బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలని తేలియజేసారు, రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించటం జరిగినది కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు, ఇప్పటికే సుజాతనగర్, పెనగడప, రేగళ్ల, చుంచుపల్లి మరియు చాతకొండ మొదలగు ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు సుమారు 56 లక్షల రుపాయలను బోనస్ రూపం లో రైతుల ఖాతలలో జమచేయటం జరిగినది అని తెలియజేసారు, అలాగే ప్రభుత్వ మద్దతు దర "%ఎా%" గ్రేడ్ కు రూ. 2320/- అలాగే "%జ%" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2300/- లుగా ఉంటుందని ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/- క్వింటాకు బోనస్ ఇస్తూందని, రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం యొక్క తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు కూడ సిబ్బందికి సహకారించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాద్యక్షులు కూచిపూడి జగన్నాధరావు, సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, ఏ ఈ ఓ పి నవ్యా, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు గొట్టిపర్తి వెంకటేశ్వర రావు, మేరెడ్డి జానార్ధన్ రెడ్డి,బోళ్ల లక్ష్మారెడ్డి, యాల్లావుల ఉపేంధర్, ఆకుతోట అంజనేయులు, కళ్లెం సత్యానారయణ, కుందురు గోపాల్ రెడ్డి, తరాల కూమార్, బోళ్ల ప్రభాకర్ రెడ్డి, సురెంధర్ రెడ్డి, భాదావత్ మూర్తి తదితర రైతులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**సైదాపూర్ డిసెంబర్:-09(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్)**
సోమవారం రోజు సైదాపూర్ మండలంలో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేకు కర్ట్ చేసి జై సోనియమ్మ అని నినాదాలు చేశారు. అనంతరం దొంత సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ బిడ్డలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తల్లి సోనియా గాంధీ అని ఆయన అన్నారు . రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే,రవాణబీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నెరవేరుస్తున్నారని, అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు, రాష్ట్ర సంక్షేమ పథకాలు, రైతన్నలను రుణ విముక్తులు చేశారని తెలిపారు. ఇక సోనియాగాంధీ జన్మదినము తెలంగాణ ప్రజలకు పండగ అని సోనియా గాంధీ లేనిదే తెలంగాణ లేదని, ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన ఆమె జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎన్.ఎస్.యు.ఐ మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గార్లపాడు గ్రామాన్ని నూతన మండలం గా ప్రకటించాలి



**-మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రాంరెడ్డి..**
**కోయిలకొండ . డిసెంబర్ 09. మన వార్త ప్రతినిధి :**
కోయిలకొండ మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలం గా ప్రకటించాలని మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, జేఏసీ నేతలు దామాయపల్లి వెంకటేష్ లు డిమాండ్ చేశారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గార్లపాడు గ్రామాన్ని మండలంగా ప్రస్తావించడం కాకుండా ప్రకటింపజేయాలని జేఏసీ నేతలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే గార్లపాడు గ్రామాన్ని మండలం గా ప్రకటించి కొత్త మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మండల సాధన సమితి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగం ఆంజనేయులు, పేట రాజు, బొట్టు వెంకటయ్య, వెంకటయ్య చారి, హరిజన బాలప్ప, ఊదరి గోపాల్, వీరయ్య, కమ్మరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్మా ట్లాడుతున్న జేఏసీ నేత వెంకట్రామిరెడ్డి

## డాడీస్ రోడ్ క్యూ ఆర్ సదుపాయాల గురించి తెలుసుకోవాలి




**-పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి..**
**కోయిల్ కొండ . డిసెంబర్ 09. మన వార్త ప్రతినిధి :**
డాడీస్ రోడ్ క్యూ ఆర్ సదుపాయాల గురించి వాటి ప్రయోజనాల గురించి వాహనదారులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి సూచించారు. డాడీస్ రోడ్ క్యూఆర్ స్టిక్కర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నారాయణపేట జిల్లా ప్రాన్చే జార్ సి నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ డాడీస్ క్యూఆర్ స్టిక్కర్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ స్టిక్కర్ వలన వాహన ప్రమాద సమయాలలో తక్షణమే కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి రక్తం కోసం రక్తదాతలకు సందేశం పంపించడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్ ఆర్ సి వంటి అమలు పత్రములు ఈ యాప్ నందు భద్రపరుచుకోవచ్చు అన్నారు. డాడీస్ యాప్ తో వాహనా దారుల భద్రతకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, గోపాల్ విట్టల్ తదితరులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్ డాడీ స్టిక్కర్ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## మండల స్థాయిలో మరోసారి సత్తా చాటిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు



**హుజూర్ నగర్ డిసెంబర్ 9 మానవార్త**
స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ హుజూర్ నగర్ లో జరిగిన హుజూర్ నగర్ మండల స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆంగ్ల మీడియంలో మౌనిక, మరియు త్రిష మొదటి బహుమతిని కైవాసం చేసుకున్నారు అదేవిధంగా తెలుగు మీడియం గ్రూపులో అఖిల, మానస రెండో బహుమతిని పొంది మరోసారి తమ సత్తా చాటారు మొన్న జరిగిన మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లోను ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు మొదటి బహుమతి తెలుగు మీడియం విద్యార్థినులు ద్వితీయ బహుమతి పొందిన విషయం తెలిసిందే . ఈ సందర్భంగా బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ లైన్ . అభిలాష ,గ్రేస్ మేరీ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయప్రద మరియు తోటి సహోపాధ్యాయులు అభినందించారు. ఈరోజు జరిగిన బయోసైన్స్ మొదటి బహుమతి పొందిన విద్యార్థులు ఈ నెలలో జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారు.

## కౌన్సిలింగ్ చేసిన కనికరం లేని కొడుకులు



**-తిరిగి న్మశానం లోనే తలదాచుకుంటున్న రాజవ్వ...**
**జగిత్యాల, డిసెంబర్ 9 (మన వార్త ప్రతినిధి సాకేత )**
ఒక పండు ముసలి ప్రాణం స్మశానంలో బ్రతుకు నావలో కొట్టు మిట్టాడుతుంటే కొడుకులు తల్లిని కొత్త ఆశ్రయం చూపిస్తామని స్మశానంలో వదిలేసిన వైనం పత్రికా లో చూసాం. అదే ఈ ఘటన జగిత్యాల పట్టణంలోని చిలుక వాడకు చెందిన రాజవ్వ గురించే.. జగిత్యాల జిల్లా మోతే స్మశాన వాటిక కు సంబంధించిన రూంలో తలదాచుకున్న వృద్ధురాలు రాజవ్వ 12 రోజుల క్రితం జిల్లా సంక్షేమ అధికారి నరేష్ ఆసుపత్రిలో చికిత్స చేయించి సఖి కేంద్రానికి తరలించారు. సఖి నిర్వాహకులు కొడుకులను పిలిచి కౌన్సిలింగ్ ఇప్పించి వారితో ఇంటికి పంపించారు. ఇంటికి తీసుకు వెళ్లిన కొడుకులు ఆ వృద్ధురాలి ఆనందం అతి కొద్ది సమయంలోనే ఆవిరైపోయింది. మళ్లీ రాజవ్వ కొడుకు అయిన శ్రీనివాస్ తానే స్వయంగా వచ్చి స్మశానంలో వదిలి వెళ్లడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సఖి నిర్వాహకులు అంతగా చెప్పినా కూడా మళ్లీ తల్లిని స్మశానంలో వదలి వెళ్ళినందుకు గాను రాజవ్వ కొడుకుల పైన వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**-అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి...**
**హనుమకొండ జిల్లా డిసెంబర్ 09(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల సత్వర పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 88 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీవో మేన శ్రీను, హన్మకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యకాలు కాల్చవద్దు..



**శంకరపట్నం:-డిసెంబర్ 09 (మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
ఖరీఫ్ సీజన్ వరి కోతలు పూర్తయి రబీ సాగుకు రైతులు సిద్ధమవుతున్న తరుణంలో వరికొయ్య కాలును కాల్చుతున్నారని, తద్వారా భూమిలో పంటకు ఉపయోగపడే క్రిమి కీటకాలు చనిపోతున్నాయని వ్యవసాయ విస్తరణ అధికారులు కీర్తన,రాజ్ కుమార్ రైతులకు సూచించారు. సోమవారం మొలంగూర్,రాజాపూర్ గ్రామాలలో వరి కొయ్య కాలుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ తో పాటు 15 కిలోల యూరియా వరి కొయ్యకాలు అవశేషాలపై చల్లి నీరు పెట్టడం వలన వేగంగా డీకంపోస్ అవుతాయని అవశేషాలను కలియ దున్నడం వలన కొయ్యల అవశేషాలు పూర్తిగా కుళ్ళిపోయి పోషకాలు విడుదలవుతాయని సూచించారు. తద్వార రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు.

## న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, డిసెంబర్ 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది లింగాల వేంకటేశ్వర రావు, నారాయణ రావు (నాని) వారి తల్లి లింగాల భారతీ దేవి, ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్,మహేష్, లిక్కిడి మహేందర్,పర్వేజ్ తదితరులు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్తా):** జహీరాబాద్ ఎంపి సురేశ్ కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, సెట్విన్ ఛైర్మన్ ఎన్ గిరిధర్ రెడ్డీ లు కలిసి జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఎస్వీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ పస్తాపూర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు షాదిముభారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. జహీరాబాద్ మండలం 445, మొగుడం పల్లి మండలం 134, కోహీర్ మండలం 165, ఝరాసంఘం మండలం 130, న్యాల్కల్ మండలం 117 మంది లబ్ధిదారులకు గాను మొత్తం 991మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ ను పాటించడం లేదని, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో సరైన సమాచారం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపిపి, పురపాలక సంఘం అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ ఇనుప పోల్ తొలగించండి రైతు ఆవేదన



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి) డిసెంబర్ 09** : కరెంట్ ఇనుప పోల్ తో ప్రాణహాని ఉందని రైతు ఆవేదన,పట్టించుకునే అధికారులు,సోమవారం మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో రైతు కారుకూరి మల్లేష్ ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ...పోలంలో కరెంట్ ఇనుప పోల్ ఉండడంతో సంబంధించిన అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన కలిసిన తీస్తామని,చెప్పడమే కానీ చేయడం లేదు,గత కొన్ని సంవత్సరం నుండి ఇదే పరిస్థితి,వరి పొలంలో మధ్యలో ఉండడంతో పాటు,క్రిందికి ఉండటంతో చాలా ఇబ్బంది కలవడంతోపాటు ప్రాణహాని ఉందని పొలం కాడికి వెళ్లాలంటే భయమేస్తుందని తెలిపారు.ప్రాణం పోతే గాని ఓరి తీయరా అని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...



**ఇల్లంతకుంట డిసెంబర్: 09 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రదాత రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సోనియమ్మ చిత్రపటానికి పాలభిషేకం చేసి,స్వీట్లు పంపిణీ చేసి బానసంచలు పేల్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం పై సోనియాకు ఉన్న ప్రేమ ప్రత్యేకమైనది ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి జరిగిన అనేక ఉద్యమాలు బలిదానాల దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ అయిన ప్రత్యేక రాష్ట్ర కళను సహకారం చేస్తామని 2004 లో కరీంనగర్ వేదికగా సోనియా గాంధీ,హామీ ఇచ్చిన మాట ప్రకారం 2009 డిసెంబర్ 9న హోంమంత్రి చిదంబరం ద్వారా తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రకటింపజేశారు. తెలంగాణ ప్రజల కలను నెరవేర్చడమే కాకుండా 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఆమె ఎనలేని కృషి చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు ఆమె తల్లితో సమానం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నాలుగు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని అధికారం కోసం ఆమె రాజకీయాల్లోకి రాలేదు 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆమె సేవలందించారన్నారు. లౌకికవాదానికి కట్టుబడుతూ కులం,మతం,భాష,విషయాల్లోనూ వివక్ష చూపకుండా అన్ని వర్గాలను ఆదరించే నెహ్రూ గాంధీ,వారసత్వాన్ని ఆమె కొనసాగిస్తున్నారు అని సెంటిమెంట్ పేరుతో పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంతో తెలంగాణ కోసం కొట్లాడింది ఇచ్చింది సోనియమ్మ,నేతృత్వంలోని కాంగ్రెస్సే అని ప్రజల విశ్వసించి తెలంగాణలో 2023 లో కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారు. ఇంతే కాకుండా సోనియా గాంధీ దేశం కోసం ప్రజల కోసం చేసిన అనేక త్యాగాలను గమనిస్తే ఆమె జీవితం త్యాగాలకు చిరునామా అని చెప్పడంలో ఎలాంటి సందేశం లేదన్నారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మండల సీనియర్ నాయకులు,అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు,మహిళ కార్యకర్తలు,మండల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా, మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



**– అంద చేసిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం....**

**డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి మున్సిపల్ పరిధి ఇంద్రానగర్ కాలనీ 21వ వార్డ్ లోని ఇందిర నగర్ లో నివాసం ఉంటున్న వురే లక్ష్మయ్య ఆకస్మికంగా మరణించారు. వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని దహన సంస్కాలకు ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మున్సిపల్ చైర్మన్ ఎడ్మా సత్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలోఎడ్మ వెంట కౌన్సిలర్ సైదులు గౌడ్, ఆంజనేయులు, రాజు గౌడ్, నెరటి శేఖర్, వెంకటయ్య, మోహన్ గౌడ్, కృష్ణ చంద్రకీరన్, శ్రీను గౌడ్, ఆనంద్, మహేష్, తదితరులు ఉన్నారు.

## గోడిగార్ పల్లిలో సోనియా గాంధీ జయంతి



**జహీరాబాద్, డిసెంబర్ 9 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం గొడిగార్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జయంతిని ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి సోనియగాంధీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు విఠల్ గౌడ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత గ్రామపంచాయతీలోనే కలిసుంటాం...



**–కొత్త గ్రామ పంచాయతీల అభ్యంతరం పై ప్రజాభిప్రాయ సేకరణ...**

**శంకరపట్నం:–డిసెంబర్ 09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

ప్రాచీన కాలం నాటి పేరు ప్రఖ్యాతలున్న మొలంగూర్ గ్రామపంచాయతీని విభజించకుండా కలిసే ఉంటామని మెజార్టీ గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామపంచాయతీలో అనుబంధ గ్రామాలైన నల్లవెంకయ్య పల్లె, గుడాటిపల్లి గ్రామాలు విభజిస్తూ గతంలో ఆదేశాలు రాగా,, కొత్త గ్రామపంచాయతీలుగా నల్లవెంకయ్య పల్లె, గుడాటిపల్లె గ్రామాల పేర్లు తెరపైకి వచ్చాయి.మొలంగూర్ గ్రామపంచాయతీ లోనే కొనసాగించాలని కొత్త గ్రామపంచాయతీలుగా విభజించవద్దని గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతిపత్రం అందజేశారు. పలుసార్లు ఎమ్మెల్యేకు విన్నవించుకోగా ఈ సమస్యను ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్ ఆదేశాల మేరకు అభ్యంతరాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని శంకరపట్నం మండల అధికారులకు ఆదేశాలు వచ్చాయి. దీంతో మొలంగూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో మొలంగూర్ గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలైన నల్లవెంకయ్య పల్లె, గుడాటిపల్లె గ్రామాల నుండి సుమారు 100 మంది వరకు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో గుడాటిపల్లె గ్రామపంచాయతీ కావాలని ఇద్దరు వ్యక్తులు,నల్లవెంకయ్య పల్లె గ్రామపంచాయతీ కావాలని ముగ్గురు వ్యక్తులు విన్నవించుకోగా మొలంగూర్ గ్రామపంచాయతీ ఉమ్మడిగా కొనసాగాలని 90 మంది తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం, ఎంపీవో ప్రభాకర్, ఆర్ ఐ బాలకిషన్,ఇన్చార్జ్ కార్యదర్శి రాకేష్,మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## దిక్షా దివాస్ విజయ్ దివాస్ ల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం



**ఇల్లంతకుంట డిసెంబర్: 09 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో విజయ్ దివాస్ కార్యక్రమాన్ని మండల బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి,పాలభిషేకం చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ దిక్షా దివాస్ విజయ్ దివాస్ ల ఫలితమే తెలంగాణ ఆవిర్భావం అని అన్నారు. చరిత్ర గతిని మార్చింది దీక్షా దీవాస్ అని అది తెలంగాణ రాష్ట్ర అవతరణకు నాంది పలికిన సఫలదీక్ష అని అన్నారు.ఆత్మగౌరవ జ్యోతి వెలిగిన రోజని అన్నారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు గొడిశెల జితేందర్ గౌడ్,కట్ట వెంకన్న,ఉడుతుల వెంకన్న,గొట్టి పర్తి పర్శరాములు,మీసరగండ్ల అనిల్ కుమార్,ఎండి.సాదుల్, ఎండీ.సలీం,ఎద్దు కుమార్,రేగుల బిక్షపతి,కూన బోయిన రఘు,ఎలవేణి రమేశ్,కేశవేణి శ్రీనివాస్,రాచకొండ అనిల్,అంతగిరి భాస్కర్,దయ్యాల మహేష్, ఎండి.సమీర్,చదువాల పర్శరాములు,సింది తిరుపతి,కళ్యాణం నర్సయ్య,ఇమ్రాన్,చదువాల సతీష్ దయ్యాల మధు,ప్రేమ్,రాజు,శ్రీను,నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారిని కలిసిన కరస్పాండెంట్లు



**ఇల్లంతకుంట డిసెంబర్: 09 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డిని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు సోమవారం కలిశారు.జిల్లా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో13 మండలాల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజన్న చిత్రపటాన్ని,లడ్డూను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి మండల చిరంజీవి వర్కింగ్ ప్రెసిడెంట్ గాద గణేష్,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,ఎండి లతీఫ్,మారం వేణు,ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు వై.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి చిలుక కిరణ్,కోశాధికారి రాజిరెడ్డి,తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు రాజనర్సు,ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**డిసెంబర్ 9, హనుమకొండ జిల్లా, పరకాల మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

పరకాల పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు సోమవారం రోజున కేక్ కట్ చేసి పాలభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరు గ్యారంటీల హామీ అమలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మండల అధ్యక్షుడు కటుక్కురి దేవేందర్ రెడ్డి, నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,కౌన్సిలర్లు మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్, నల్లెల్ల జ్యోతి, అనిల్ కుమార్, మార్క ఉమారఘుపతి,మీడియా ఇంచార్జ్ దార్న వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు,ఎండి రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్,ఎండి.జాఫర్ రిజివి,మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, పబ్బా శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, పసుల విజయ,లక్కం వసంత, దాట్ల కోమల, కుక్కిరాల స్వాతి, దామ రజని రుద్రమ్మ,బండారి కృష్ణ, గొటే రమేష్,వెల్దండ సురేష్ కుమార్,బొచ్చు శ్రీధర్,సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం శివ, ఏకు బొబ్బిలి, బొచ్చు జెమిని, మచ్చ సుమన్, తిరుపతి రావు,దుప్పటి రాజేష్ మరియు మండల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హుజూర్ నగర్ డిసెంబర్ 9 మన వార్త**

ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేస్తూ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రసాదించి, నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన శ్రీమతి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా మరియు గౌడ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ డిసిసి మాజీ అధ్యక్షులు మన్సూర్ అలీ సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ఇందిరా సెంటర్లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేకు కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సైదా మరియు వల్లపు దాసు కృష్ణ గౌడ్ మరియు మన్సూర్ అలీ అలాగే ఏరియా హాస్పిటల్లో అందుతున్న సౌకర్యాలను రోగులకు యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఐల వెంకన్న కస్తాల సైదులు రెడపంగు రాము కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు వెంకన్న పోతనబోయిన రామ్మూర్తి రజాక్ బాబా పురుషోత్తం ఎస్.కె జానీ పాషా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించినారు.

## రక్తదానం ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు సహాయపడుతుంది



**–జనచైతన్య ట్రస్ట్ సభ్యులు...**

**హుజూర్ నగర్ డిసెంబర్ 9 మనవార్త**

హుజుర్ నగర్ పట్టణంలోని సింధు హాస్పటల్ లో భద్రమ్మ అనే మహిళకి రెండు యూనిట్ల బి పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని పేషెంట్ కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో, వెంటనే ట్రస్ట్ సభ్యులు స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ జక్కుల శివ తో మాట్లాడి, కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంకు వద్దకు తీసుకెళ్లి ఒక యూనిట్ రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి మాట్లాడుతూ ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు హుజూర్ సాగుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి, పిల్లి శివశంకర్ దగ్గుపాటి రమేష్ నవీన్ కాశి విశ్వనాధ్ కె సాయి జయంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట డిసెంబర్: 09 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ ఆవరణలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య–మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,డైరెక్టర్లు సురేందర్ రెడ్డి,రాజేశం,వీరేశం,సత్య రెడ్డి,అనిల్,భూమయ్య,మాజీఎంపీటీసీ.పుష్పలత,నరేష్,నవీన్,ముత్యం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ కృషివల్లే తెలంగాణ ఏర్పడింది



**–టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య...**

**హసన్ పర్తి డిసెంబర్9(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** సోనియా గాంధీ కృషివల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి, దేశం కోసం ధైర్యంగా నిలబడిన ఉక్కు మనిషి, ధైర్యశీలి,60ఏళ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని కొనియాడారు.సోనియా గాంధీ ఆశయాలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉసిల్ల నర్సింగరావు,రావుల రాంబాబు బొడ్డు ప్రసాద్,సుంకరి రమేష్, పుల్ల శోభన్ బాబు, మహేశ ప్రవీణ్ కుమార్, ఆకారపు ప్రవీణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, అల్లం విజయ్ కుమార్, శివ, ప్రణీత్, ప్రణయ్, మణికంఠ, అక్షయ్, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మితంగా కల్వకుర్తి మార్కెట్ యార్డ్ ని తనిఖీ చేసిన వ్యవసాయ కమిషన్ కె.వి.న్ రెడ్డి



**డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ని ఆకస్మితంగా తనికి చేసిన వ్యవసాయ కమిషనర్ కెవిఎన్ రెడ్డి అదికారులని మార్కెట్ లోని సమస్యలని అడిగి తెలుసుకున్నారు.అలాగే రైతులకు ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకి సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు పెద్దపీట వేసిందని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపే ఎక్కడ లేని విధం గా 2 లక్షల రుణపఫీ చేసింది.అని కెవిఎన్ రెడ్డి గ అన్నారు. ఈ కార్యక్రమం లో విజయ్ కుమార్ రెడ్డి , వేమా రెడ్డి , ముత్యల్ రెడి శివప్రసాద్ తదితరులు ఉన్నారు

## సర్పంచ్ ల అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు



**హసన్ పర్తి డిసెంబర్09(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులఅందరూ పెండింగ్ బిల్లుల కోసం అసెంబ్లీ ముట్టడి లో భాగంగా ఈరోజు అక్రమ అరెస్టులు చేసి వారిని స్థానిక హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. హాసన్ పర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డా.బండి రజని కుమార్ మాట్లాడుతూ గతంలో చేసినటువంటి పనులకు ఎలాంటి బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం తీరు మార్చుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా ప్రశ్నిస్తే వారి గొంతులను నొక్కుతూ మా కార్యకర్తలను గాని నాయకులను గాని అరెస్టు చేయడం వారికి తగదని ఖచ్చితంగా తగిన గుణపాఠం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో 66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ గారు, చాతల్లా వేణుగోపాల్ గారు, హాసన్ పర్తి పరిది లోని గ్రామాల మాజీ సర్పంచులు శరత్ కుమార్, కందుకూరి సాంబ రెడ్డి, తాగరం జెన్నయ్య, రాణి-రాజు, తిరుపతమ్మ - మల్ల రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ లేకుంటే మరో జన్మలోను తెలంగాణ వచ్చేది కాదు

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు: గోపగోని బస్వయ్య గౌడ్..**



**శంకరపట్నం:-డిసెంబర్ 09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

సోనియాగాంధీ లేకుంటే మరో జన్మలో కూడా తెలంగాణ వచ్చేది కాదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బస్వయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సోనియాగాంధీ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రకటన వచ్చిన రోజు అని, నాలుగు కోట్ల ప్రజల కోరిక తీరిన రోజు అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షారుక్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆడెపు అజయ్,మాజీ ఉప సర్పంచ్ లు,మండల నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు...



**నిజాంపేట్ ,డిసెంబర్ 9 (మన వార్త ప్రతినిధి రాజు)**ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3 మంకీన్ చౌరస్తాలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి. అనంతరం కోలన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా గాంధీ, 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సోనియా గాంధీకి జన్మదిన కానుకగా అందించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం తరపున దేశ సేవ చేస్తున్న గొప్ప మహానీయులు సోనియమ్మ అని తెలియజేసి కేక్ కటింగ్ లో పాల్గొని ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఉప -సర్పంచ్ సుదీర్ రెడ్డి , కోలన్ జీవన్ రెడ్డి, జెగ్గా, మధుసూదన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాసరావు, మల్లీశ్వరరావు, శ్రీనివాసరాజు, రఘురాం, హరిబాబు, నాని, కోటేశ్వరమ్మ, నాగిన, బాలకృష్ణ, సరిత, లక్ష్మి, శ్రీనివాస్, కిరణ్ గౌడ్, రాజిరెడ్డి, నవీన్, సాయిరాజ్, రాజేందర్, జిత్తు, జగ్గా, సయ్యద్ రఫ్ఫాత్, కుమార భూపతి, హృదయ్ రంజన్ రెడ్డి, నాగరాజు రెడ్డి, వీరబాబు, రమేష్ బాబు, బల్వంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తులసి దాస్, రవీందర్ రావు, వాసు వరగాని. రవీందర్ రెడ్డి. హరీష్. రవి గౌడ్. మురళి కృష్ణ. మల్లికార్జున్. చిరంజీవి, విజయ్ కుమార్, రఫియా బేగమ్, బికింష,లక్ష్మణ్, నాగరాజు, రాములు నాయక్, రవికుమార్, రతన్ రాజు, అడ్వకేట్ రమేష్, లోకనాథం, సాగర్ రెడ్డి ,అల్లాడి మహేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, రవి మరియు తదితరులు పాల్గొన్నారు .

## జాయింట్ కలెక్టర్ విద్యా చందనకు 35 వ వార్డు సమస్యల వినతిపత్రం ఇచ్చిన బండారి రుక్మాంధర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీవెన్స్ డే లో అదనపుకలెక్టర్ విద్యా చందనాకు కమిటీ హాల్ నిర్మాణం, మరియు వార్డులో, డ్రెయిన్ పనులను చేపట్టాలని కోరిన బండారిఈరోజు గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల విద్యాచంద్రానికి 35 వార్డ్ కౌన్సిలర్ బండారి ప్రధాన సమస్యల గురించి వినతి పత్రంఇవ్వడం జరిగింది35 వార్డ్ లో 50 లక్షల రూపాయలు మంజూరైన టెండర్ పూర్తయిన కమిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలము లేక నిర్మాణ పనులు జరగడంలేదని సింగరేణి స్థలంను కేటాయించాలని కోరారు35 వార్డులోని డ్రెయిన్స్ కొరకు 50 లక్షల రూపాయలు నిధులు మంజూరైనా నిధులు వృధా కాకుండా రీటెండర్ పిలిచి పనుల వెంటనే నిర్మాణం చేపట్టాలని బండారి కోరారు 35 వార్డులోని అంతర్గత రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయాలని వివిధ సమస్యల గురించి తెలియపరచి నిధులు మంజూరు చేయాలని కోరిన బండారి. రుక్మాంగదర్

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 09)** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను సాకారం చేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం సోనియగాంధీ జన్మదినం సందర్భంగా మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలసి కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తెలంగాణ ఏర్పాటు చేశారని, తెలంగాణ ప్రజల కోరిక కోసం ఆంధ్ర ప్రదేశ్ లో పార్టీనీ త్యాగం చేశారని అభిప్రాయపడ్డారు. సోనియమ్మ దీవెనలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయవంతంగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మారపెల్లి బుజ్జన్న, నాయకులు చిందం రవి, మారపల్లి కట్టయ్య, నిమ్మల రమేష్, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మోత్కూరి భాస్కర్, మామిడిపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి అండగా మిత్రులు



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 09)** శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన బుట్టి లసవమ్మ అనారోగ్యంతో మృతిచెందగా లచ్చమ్మ కుమారుడు చంద్రమౌళితో పదవ తరగతి (1996-97) చదువుకున్న చిన్ననాటి మిత్రులు సోమవారం మిత్రుని ఇంటికి వెళ్లి మిత్రుని తల్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి క్వింటల్ బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్ ,కిరణ్ ,బిక్షపతి, శ్రీనివాస్, పి. శ్రీనివాస్, చెక్క ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు బీఆర్ఎస్ ఎంపీల వినతి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాడిసెంబర్9 (మన వార్తా ప్రతినిధి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు స్టేషన్లలో నెలకొన్న రైల్వే సంబంధిత సమస్యలపై ఢిల్లీలో సోమవారం బీఆర్ఎస్ ఎంపీలు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతి అందజేశారు. పార్లమెంటరీ పార్టీ నాయకుడు కేఆర్ సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ దామోదర్ రావులు రైల్వే మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భద్రాచలం రోడ్ స్టేషన్ (కొత్తగూడెం) నుంచి హైదరాబాద్ కు కోవిడ్ సమయంలో రద్దు చేసిన రైళ్లతో పాటు, అదనంగా మరికొన్ని రైళ్లు నడపాలని, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతికి ప్రత్యేక రైలు నడపాలని కోరారు. గాంధీపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం ఎత్తు పెంచి, ఆధునీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కారేపల్లి స్టేషన్ ను అభివృద్ధి చేయడం తో పాటు గతంలో ఉన్న రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం స్టేషన్లో బీహార్, జైపూర్ వెళ్లే రైళ్లను ఆపాలని వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ఎంపీల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఆయా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎల్కతుర్తి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు....

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్ర సేన రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు...**



**ఎల్కతుర్తి డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్**

సోనియా గాంధీ గారి జన్మదిన వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి కేక్ కట్ చేసి అందరికీ సీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల ఆకాంక్షను నిజం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆశలకు ప్రాణం పోసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు :సుకునే సంతాజి, గొర్రె మహేందర్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు : అంబాల శ్రీకాంత్ మరియు మాజీ మండలయూత్ అధ్యక్షులు: హింగే శ్రీకాంత్ పార్టీ ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి.**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో తెలంగాణ ఇచ్చిన తల్లి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా గ్రామంలోని బస్టాండ్ లో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, అనంతరం పండ్ల పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి మాజీ ఎంపిటిసి మల్లె కేడీ అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు ఎంఎ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి అశోక్ బాబు, ఏన్నంవెంకటరెడ్డి, పి. దశరథం, టి కృష్ణయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు భద్రమోని అనిల్, జి జనార్దన్ రెడ్డి, ఎం అశోక్, బి రవికుమార్, సి నరసింహారెడ్డి, చింతకాయల లక్ష్మణ్, పి విష్ణు, ఎల్ మల్లేష్, ఎం రమేష్, బి బాలస్వామి సయ్యద్ గౌస్, సయిద్, ఆఫ్తాబ్, వి అంజి,తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**-సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం....**



**హనుమకొండ జిల్లా డిసెంబర్9(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, విజయశ్రీ-రజాలి, జిల్లా లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, గుంటి స్వప్న, మేరీ, నసీమ్ జాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**సోనియాగాంధీ 78వ పుట్టినరోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ -బి కమిటీ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ (మోతుకూలగూడెం చౌక్ )లో పార్టి శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేసీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రుణమాఫీ అయినా రైతు బుర్ర కుమార్ గౌడ్ ను ,మదన్ రావు లను సన్మానం చేశారు. ఈ కార్యక్రము లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి పొనగంటి రవి, పూదారి శివ గౌడ్, కౌన్సిలర్ పొనగంటి రాము, మహిళ ప్రెసిడెంట్ రేణుక,స్వప్న నాయకులు దొగ్గల భాస్కర్, ఆకుల సంపత్, రాచపల్లి రమేష్,బోడిగే శ్రీకాంత్,కుమార్ గౌడ్, మడిపల్లి అశోక్,తిరుపతి శ్రీనివాస్,గుల్లి సతీష్, మోలుగురి సతీష్, రాజాకొమురయ్య, పొనగంటి కుమార్, అశోక్, దేవేంద్ర చారీ తదితరులు పాలుగోన్నారు.

## మట్టి నమూనా, ప్రాముఖ్యత పై రైతులకు అవగాహన..

**జమ్మికుంట డిసెంబర్ 09(మన వార్త ప్రతినిధి):**

మల్లారెడ్డి విశ్వవిద్యాలయ(వ్యవసాయ విద్యార్థులు)3 నెలల రూరల్ అవేర్నెస్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా (ఎగిత రవీందర్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట ఎగిత మహేందర్ , కొమురయ్య , శంకర్ )రైతుల పొలానికి వెళ్లి మట్టి నమూనా యొక్క ప్రాముఖ్యత , వాటి ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. భూసార పరీక్ష అనేది నేలలోని పోషక పదార్థాన్ని నిర్ణయించడం, పంటల సాగుకు నేల అనుకూలతను అంచనా వేయడం, నేల యొక్క పిహెచ్ స్థాయిని అంచనా వేయడం వంటి వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించబడే ప్రక్రియ అని తెలిపారు. అలాగే భూసార పరీక్ష ద్వారా నేలలోని నత్రజని,భాస్వరం, పొటాషియం , కాల్షియం వంటి పోషకాల పరిమాణాన్ని కొలవవచ్చు. ఈ సమాచారం మొక్కలకు అవసరమైన పోషకాలను గుర్తించడంలో సహాయపడుతుందన్నారు. నేల పిహెచ్ మొక్కల ఉత్పాదకత పంట పెరుగుదలను ప్రభావితం చేస్తుంది. పిహెచ్ 7 తటస్థంగా ఉంటుంది, తక్కువ స్థాయిలు ఆమ్లంగా ఉంటాయి అధిక స్థాయిలు ఆల్కలీన్గా ఉంటాయి అని తెలిపారు. అలాగే రైతుల సమక్షంలో నాలుగు పొలాల్లో జిగ్ జాగ్ పద్ధతిలో మట్టి నమూనాను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వాసవి, ప్రవళిక, మౌనిక,నవ్య, నిషిత, పావని,ప్రగతి,సాత్విక, రైతులు. కేవీకే కృషి విజ్ఞాన కేంద్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ల బకాయిలు చెల్లించాలని సిడిపిఓ కి వినతి పత్రం ఇచ్చిన ఏఐటియుసి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీడీఓపి కార్యాలయంలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్ లకు రావాల్సిన ఇంటి అద్దె బకాయిలు, గ్యాస్ బిల్లులు సకాలం లో చెల్లించాలని మెమోరాండం సిడిపిఓ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, కౌన్సిలర్ ధర్మ రాజు, మాజీ. కౌన్సిలర్ మొహ్మద్. యూసుఫ్, 9 సెక్టర్ ల సూపర్ వైజర్ లు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ 78వ పుట్టినరోజు వేడుకలు స్థానిక గాంధీ చౌరస్తా లో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాలుగు కోట్ల ప్రజల 60 ఏళ్ల కలను సహకారం చేసినతెలంగాణ ప్రధాత సోనియా గాంధీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పరశురామారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, పూదరి శివ, పాతకాల అనిల్, పంజాల అజయ్ గారు మైస మహేందర్, రాజేశ్వరరావు, రామ్ రాజబాబు, తిరుపతి, శ్రీనివాస్, బుడిగె శ్రీకాంత్, తోట స్వప్న, పిడుగు భాగ్య లింగారావు, దొడ్డ సదానందం, దొడ్డ శ్రీకాంత్ ,మైస రమేష్ ,పింగిలి రాకేష్, బోనగిరి ప్రశాంత్, దేశిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాదులో జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు పట్టణం నుండి భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లారు.

## ప్రజా పాలన విజయోత్స వ ర్యాలీ



**గంభీరావుపేట డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమీద్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంరావుపేట పట్టణ శాఖ నాయకులు, కార్యకర్తలు గంభీరావుపేట మండల శాఖ, నాయకులు అన్ని గ్రామ శాఖలా అధ్యక్షులు విద్యార్థి విభాగం యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రజాపాలన విజయోత్సవ ముగింపు కార్యక్రమాలను చాలా చక్కగా నిర్వహించడం జరిగింది.

## ఆర్యవైశ్య పట్టణాధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు కు సన్మానం



**వేములవాడ డిసెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ ఆర్యవైశ్య మహాసభ పట్టణాధ్యక్షులు గా సిద్ధంశెట్టి వేణు సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఏ.ఈ.ఓ.శ్రవణ్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ నిర్మాణానికి నోటీసులు జారీ..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న లోకిని తిరుపతి ఇంటికి మున్సిపల్ అధికారులు ఈ నెల 7న నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులైన దాసరి పోచాలు, కలకోటి శ్రీనివాస్, రావుల సదానందం, పోలు సంపత్, బొజ్జ శరత్ తదితరులు లోకిని తిరుపతి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని గత నెల 26న చేసిన ఫిర్యాదు మేరకు స్పందించిన మున్సిపల్ అధికారులు సదరు ఇంటి నిర్మాణ దారుడు 0.60 మీటర్లు అన్యాక్రాంతానికి పాల్పడుతూ మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో 7 రోజుల లోపల దానికి సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ సదరు ఇంటి యజమానికి నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల పట్టణంలో వరుసగా అక్రమ కట్టడాలపై మున్సిపల్ సిబ్బంది కఠినంగా వ్యవహరిస్తుండడంతో నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారి వెన్నులో వణుకు పుడుతుంది.

## పుట్టినరోజు సందర్భంగా బెడ్ సీట్ల పంపిణీ



**లక్షెట్టిపేట, డిసెంబర్09, (మన వార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో తోట రాజయ్య అమృత, గార్ల మనుమడు వేదాన్ష్ మొదటి జన్మదినం సందర్భంగా ఏకలవ్య ఆశ్రమంలో 40 మంది పిల్లలకు బెడ్ షీట్ పంపిణీ చేయడం జరిగినది అలాగే ఆనంద నిలయం 40 మంది వృద్ధులకు బెడ్ షీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వేదాన్ష్ తల్లిదండ్రులు తోట వెంకటేష్ హారిక మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు

## వేములవాడ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియాగాంధీ 78 వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు



**వేములవాడ డిసెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అవర్నలో ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిమా నాసారి, వేములవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అవధూత రజినీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్, సీనియర్ న్యాయవాదులు ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా వేములవాడ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు, ఈ సందర్భంగా లీగల్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిమా నాసారి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, అవధూత రజినీకాంత్, మాజీ అధ్యక్షులు వేముల సుధాకర్ మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన 78 వ వేడుకలు సందర్భంగా ఈరోజు వేములవాడ కోర్టు ముందు కేక్ కట్ చేసి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నామని తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్ష ను సోనియా గాంధీ డిసెంబర్ 9వ తేదీన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని,అలాగే గత సంవత్సరం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ వంటివి ఎన్నో సంక్షేమా కార్యక్రమాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలుపరచారని అలాగే రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ ఫలాలు అందిస్తారనితెలిపారు, అలాగే ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మరింతగా ముందుకు సాగుతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో రాజరి రమేష్, మహేష్.బొడ్డు ప్రశాంత్ కుమార్, గొంటి శంకర్, నాగుల సంపత్, జెట్టి శేఖర్, మహేష్, అన్నపూర్ణ, మొగిలి సుజాత, పద్మ, మమత, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య



**గంభీరావుపేట, డిసెంబర్ 9 మన వార్త ప్రతినిధి**
కడుపు నొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారము గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ ముస్తాక్(18) యువకుడు ఊరు చివరన ఉన్న మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహనంపై పడి గాయాలు కాగా అప్పటినుండి కడుపునొప్పితో బాధపడుతుండే వాడని ఆర్థిక స్థోమత లేక వైద్యం చేసుకోపోగా బాధ భరించలేక తన కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తండ్రి షేక్ రఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు షేక్ ముస్తాక్ కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శవ పంచనామ జరిపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**
ఈ సందర్భంగా నాయకులు కసుబోజుల వెంకన్న మరియు సాయిని రవి మాట్లాడుతూ సోనియా గాంధి రెండు పర్యాయాలు ప్రధానిగా అవకాశాలు వచ్చినా త్యాగం చేసి దేశ ప్రజల సంక్షేమం కోరుకున్న మహనీయురాలని, తెలంగాణ ఇచ్చిన ప్రధాత అని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు నిదులు, నియామకాలు, నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, కర్షకులు, విద్యార్థులు ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు,ప్రాణ త్యాగాలు చేశారని తెలంగాణ ప్రజల గోస చూసిన సోనియా గాంధి మనసు చలించి పోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతో ధైర్య సాహసం చేసి తెలంగాణా ప్రజల మనుగడను దృష్టిలో పెట్టుకొని దేశంలోని ఎం పి లను ఒక్క తాటిపై తీసుకొచ్చి తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టించి బిల్లు పాస్ చేయించి ఎంతో సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఘనత సోనియా గాంధి కే దక్కుతుందని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవుడుని కోరుకుంటూ రాబోయే రోజుల్లో భారతదేశానికి రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిగా చేసి భారత దేశాన్నీ సుభిక్షంగా, అబివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,24 వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సాయిని రమా,ఎండీ సలీం పాషా,చిన్నింటి నాగేంద్ర, ఎగ్గని శ్రీనివాస్,పూరెళ్ళ రాకేష్, పోతుల శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,అరుకాల కార్తీక్,చిలువేరు రాజమౌళి, గుర్రపు మురళి,పందిళ్ళ శంకర్,విజయగిరి శ్యాం,గుల్లీ సమ్మయ్య, గుర్రపు ప్రవీణ్, గడ్డం రమేష్,అకినపెల్లి మహేందర్, కటుకోజ్వుల శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువుతోనే అత్యున్నత స్థాయికి ఎదుగుతారు..



**–వాసవి వనితా కల్బ్ అధ్యక్షురాలు పూర్ణిమ...**
**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**
విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో, ఉపాధ్యాయుల సూచనలతో చదవగలిగినప్పుడు మంచి మార్కులు సాధిస్తారని ఉన్నత చదువులు చదివితేనే అత్యున్నతమైన జీవితం లభిస్తుందని జమ్మికుంట వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ తరఫున పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పరీక్షల మెటీరియల్ ను అందించారు. విద్యార్థులు బాగా చదివి మంచి జి.పి.ఏ సాధించాలని, 10% సాధించిన విద్యార్థులకు 'మా వనిత వాసవి క్లబ్ తరఫున చక్కటి పురస్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా,ఉపాధ్యాయులు రమేష్, సంతోష్ కుమార్, అవినాష్,ఐలయ్య, స్రవంతి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంటలో జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలు..



**ఇల్లందకుంట,డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**
జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఇళ్ళందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్ష లను మండల ఇన్చార్జి ఉపాధ్యాయులు జె.రాధికా రాణి ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి పదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థుల చొప్పున హాజరు కాగా ఇల్లంతకుంట మండల స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన ఓరుగంటి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట మరియు ద్వితీయ స్థానం నాగపురి రామ్ చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు వీరిని కే. రాములు మండల విద్యాధికారి మరియు ఇల్లందకుంట పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. జయ ప్రకాష్ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ ,పరీక్ష నిర్వాహకులు జే. రాధికా రాణి, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు..



**జమ్మికుంట, డిసెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**
అంగన్‌వాడీ స్కూళ్లలోనూ ఇక నుంచి యూనిఫామ్ ఉండనుంది. ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చిన్నారులకు యూనిఫామ్ అందించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. ఈ ఏడాది నుంచే అమల్లోకి రానుంది. ఒక్కో విద్యార్థికి జత చొప్పున పంపిణీ చేయనుండగా ఇప్పటికే క్లాత్ జిల్లాకు చేరుకుంది. వచ్చే నెల మొదటి వారంలో యూనిఫామ్ పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులకు సర్కారు ఉచితంగా రెండు జతల యూనిఫామ్ అందిస్తున్నది. ఇందులో భాగంగా జిల్లాలో ప్రస్తుతం ఒక జత ఇవ్వగా, త్వరలో రెండో జత ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. యూనిఫారమ్ పంపిణీ పాఠశాల హెచ్ఎం, పాఠశాల సార్ ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు. జమ్మికుంట -2హెచ్ ఎం శకుంతల, దేవేందర్,అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆయ అరుణ,ఆశా వర్కర్ రామ తదితరులు పాల్గొన్నారు.